GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 357 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 06.07.2025 | పేజీలు : 3



## 12న ఓయూకు భారత ప్రధాన న్యాయమూర్తి

**టి మీడియా, జులై5,హైదరాబాద్ బ్యూరో :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ నెల 12న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో "భారత రాజ్యాంగం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహకారం" అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. విద్యార్థులకు రాజ్యాంగంలోని కీలకమైన అంశాలను అవగాహన చేసుకునేందుకు ఈ ఉపన్యాసం తోడ్పడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

### మూడేళ్లలో...

# అమరావతి తొలిదశ నిర్మాణం పూర్తి



- **మరో 20,494 ఎకరాలు భూసమీకరణ**
- **సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం**

**టి మీడియా, జులై5,అమరావతి బ్యూరో:** రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణలో భాగంగా మరో 20,494 ఎకరాలు తీసుకునేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అదేవిధంగా 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రాజధాని నిర్మాణానికి ఇసుక డీసిల్టేషన్‌కు సీఆర్డీఏకు అనుమతిచ్చారు. హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలకు నిర్ణయం తీసుకున్నారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు హాజరయ్యారు.రాజధాని పరిధిలో పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో 20,494 ఎకరాల భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతిచ్చింది. అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ఆమోదం తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన వీటి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి ముఖ్యమంత్రి అనుమతులిచ్చారు. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇందుకు అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. ఈ క్రమంలో రెండు సంవత్సరాల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు సీఎం అనుమతులు జారీ చేశారు. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు కేటాయించారు. అదేవిధంగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదించింది. ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు కేటాయించారు. కిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం లభించింది.గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకు మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని తేల్చి చెప్పారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.రెండో విడత భూ సమీకరణ కోసం ఆమోదం తెలిపాం. 7గ్రామాల పరిధిలో 20,494 ఎకరాలకు ఆమోదం తెలిపాం. భూసేకరణ వల్ల రైతులు నష్టపోతారని పాత పద్ధతిలో భూ సమీకరణ చేపట్టనున్నాం. భూ సమీకరణకు రైతులు ముందుకొస్తుంటే వైఎస్సార్సీపీ వాళ్లు ఇబ్బందులు సృష్టిస్తున్నారు. 3 ఏళ్లలో అమరావతి తొలిదశ నిర్మాణం పూర్తవుతుంది." - (నారాయణ, పురపాలక శాఖ మంత్రి)



## కె.సి.ఆర్ ను మర్యాద పూర్వకంగా కలసిన మాజీ మంత్రి ,జిల్లా నేతలు

**టీ మీడియా, జులై 5, వనపర్తి బ్యూరో :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఏం.ఎల్.సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రావుల. చంద్రశేఖర్ రెడ్డి,జైపాల్ యాదవ్, గువ్వల. బాలరాజు శనివారం నందినగర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కె.సి.ఆర్ ఆరోగ్య, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కొద్దిసేపు భేటీ అయిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బృందంతో కె.సి.ఆర్ పార్టీ నిర్మాణం, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యలు, జిల్లాలో పార్టీ బలోపేతం గురించి చర్చించి పలు సూచనలు చేశారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాకు మార్గదర్శకులు కె.సి.ఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు.

# ఉగ్రమూలాలపై కొనసాగుతున్న దర్యాప్తు

- **అబూబకర్ సిద్ధికి ఇంట్లో పార్శిల్ బాంబు స్వాధీనం**
- **మందుగుండు సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు గుర్తింపు**

**టి మీడియా, జులై5,-రాయచోటి :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్ర మూలాల కదలికలపై పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీ ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అబూబకర్ సిద్ధికి ఇంట్లో పార్శిల్ బాంబును స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చిరునామాతో పార్శిల్ చేసి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. మందుగుండు సామగ్రి, పాస్‌పోర్టులు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులకు ఇతర దేశాలతో సంబంధాలున్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వారి ఇళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కొందరు అనుమానితులను జిల్లా పోలీసు అధికారులు ప్రశ్నించారు.

**ఉగ్రవాదుల భార్యలు అరెస్ట్**

అలాగే అనుమానితులు ఎవరూ ఆ ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉగ్రవాదులతో పరిచయాలు ఉన్న వారిని పోలీసులు రహస్యంగా ప్రశ్నిస్తున్నారు. వారి పాస్ పోర్టులు, బ్యాంకు పుస్తకాల పైన ఆరా తీస్తున్నారు. వారికి ఆర్థిక మూలాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే దానిపైన పోలీస్ శాఖ నిఘా పెట్టింది. మరోసారి ఉగ్రవాదుల ఇళ్లలో



పోలీసులు సోదాలు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో ఉగ్రవాదుల భార్యలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. వారితో సంబంధాలు ఉన్న వారి పైన పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు నిందితుల కుటుంబసభ్యులపై కూడా కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

**30 ఏళ్లుగా రాయచోటిలోనే**

అయితే అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులు 30 ఏళ్ల నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఉన్నారన్న సమాచారంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించింది.ప్రధానంగా 2011లో బీజేపీ అగ్రనేత ఎల్?కే ఆడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర పన్నారు. రథయాత్రలో పైపు బాంబుతో పేలుళ్లు జరపాలని పథక రచన చేయగా నాడు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో బాంబులను నిర్వీర్యం చేశారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూమున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నారు.

**పలు కుట్రల్లో నిందుతులు**

అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులు. 2012లో తమిళనాడులోని వేలూరులో డాక్టర్ అరవిందరెడ్డిని హత్య చేయడంలోనూ వీరిపై కేసులు ఉన్నాయి. 2013లో బెంగళూరు మల్లేశ్వరం బీజేపీ కార్యాలయంపై బాంబు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్నారు. 1999లో తమిళనాడు, కేరళలో బాంబులు పేల్చడానికి కుట్ర పన్నిన ఘటనలో వీరిపై అభియోగాలున్నాయి.

### సిగాచీ ఘటనలో...

# 40కి చేరిన మృతుల సంఖ్య

## మరో ముగ్గురి మృతదేహాల గుర్తింపు

**టి మీడియా, జులై5,సంగారెడ్డి:** జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో శిథిలాల తొలగింపు ప్రక్రియ ఆరో రోజు కొనసాగుతోంది. ఈ క్రమంలో రెస్క్యూ సిబ్బంది మరో ముగ్గురి మృతదేహాలను గుర్తించారు. అందులో ఇద్దరు బిహార్?, ఒకరిని ఒడిశా కార్మికులుగా అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు 36 మంది మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.మరోవైపు ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముస్మన్? చౌదరి ఇవాళ మృతి చెందారు. దీంతో భారీ పేలుడు ధాటికి ఇప్పటివరకు చనిపోయిన వారి సంఖ్య 40కి పెరిగింది. ప్రమాద ఘటనలో ఎస్?డీఆర్?ఎఫ్?, హైడ్రా సిబ్బంది భవన శిథిలాలను తొలగిస్తున్నారు. సిగాచీ బాధితుల కోసం ఘటనాస్థలికి ఇవాళ బిహార్? నేతలు చేరుకున్నారు. సహాయ కేంద్రం వద్ద బాధిత కుటుంబాలతో బిహార్? ఎంపీ, నేతలు మాట్లాడారు.







**ఐదుగురి ఫొటోలు విడుదల**

మరోవైపు ఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది మంది ఆచూకీ లభ్యం కాలేదు. వారి కుటుంబ సభ్యులు వారి ఆచూకీ కోసం అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు ఆచూకీలోని 9మందిలో ఐదుగురి ఫొటోలను అధికారులు విడుదల చేశారు. ఇంకా నలుగురి గురించి తెలియాల్సి ఉంది. రెస్క్యూ టీం సహాయక చర్యలను వేగవంతం చేశాయి.

**అసలేం జరిగింది**

జూన్? 30న రాష్ట్ర చరిత్రలోనే ఘోర పారిశ్రామిక ప్రమాదం సంభవించింది. ఆరోజు ఉదయం హైదరాబాద్? శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ ఇండస్ట్రీస్? లిమిటెడ్? ఔషధ పరిశ్రమలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఇప్పటివరకు 40 మంది మృతి చెందారు. ఇంకా శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నారు. పేలుడు సమయంలో ఏకంగా 700-800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో ప్రమాదం తీవ్రంగా జరిగిందని అంచనా వేస్తున్నారు.పేలుడు ఎందుకు జరిగింది : స్ప్రేయర్? డ్రయ్యర్?లో జరిగే రసాయన మిశ్రమ ప్రక్రియతో ఉష్ణోగ్రత అనేది అనూహ్యంగా పెరుగుతుంది. ఈ స్థితిని ఎప్పటికప్పుడు స్థిరీకరించేందుకు బ్లో ఎయిర్? హ్యాండ్లర్లను ఉపయోగిస్తారు. గాలిని పీల్చుకొని వదలడంతో వీటిలో దుమ్ము అనేది పేరుకుపోతుంది. దీంతో వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలి. ఇలా చేయకుంటే స్ప్రేయర్? డ్రయ్యర్? పనితీరు అనేది మందగిస్తోంది. బ్లో ఎయిర్? హ్యాండ్లర్?ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దుమ్ము పేరుకుందని తెలిపారు. అందుకే డ్రయ్యర్?లో ఉష్ణోగ్రతలు అదుపులోకి రాకపోవడంతో పేలుడుకు దారి తీసి ఉంటుందని ప్రాథమికంగా ఓ అంచనా వేశామని పరిశ్రమ శాఖకు చెందిన అధికారి చెప్పారు.అలాగే స్ప్రేయర్? డ్రయ్యర్?లో ముడి ఔషధాన్ని శుద్ధి చేయడానికి హైడ్రోజన్? పెరాక్సైడ్? వాడుతుంటారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, దీనివల్ల కూడా భారీ పేలుడు సంభవించవచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఓ నిపుణుల కమిటీనీ నియమించింది. ఈ కమిటీ పాశమైలారం సిగాచీ పరిశ్రమలో పేలుడుకు గల కారణాలను విశ్లేషిస్తోంది.

# డబ్బుంటే లెక్కలేదు
# గుట్టు విప్పిన టాస్క్‌ఫోర్స్





ఆదిత్య
ట్రేడింగ్ కంపెనీల నిర్వాహకుడు

- **డిపాజిటర్ల సొమ్ముతో ఆదిత్య జల్సాలు**
- **ట్రేడింగ్ పేరుతో చీటింగ్**

**టి మీడియా, జులై5, విజయవాడ :** అద్వికా ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు ఆశచూపి వసూలు చేసిన డబ్బుతో నిందితుడు ఆదిత్య జల్సాలు చేసినట్లు పోలీస్ విచారణలో తేలింది. డిపాజిటర్ల నుంచి వసూలు చేసిన రూ.కోట్ల సొమ్మును ఆదిత్య సొంత అవసరాలకు దారి మళ్లించినట్లు దర్యాప్తులో వెలుగు చూస్తోంది. ఈ మొత్తాన్ని ఎక్కడా అధికారికంగా చెల్లించినట్లు నమోదు చేయలేదు. దాదాపు రూ. 82 కోట్లకు లెక్కలు సరిపోలడం లేదు. ఈ మొత్తం ఏమైందనే దానిపై పోలీసులు దృష్టి సారించారు. అద్వికా ట్రేడింగ్ కంపెనీ మోసం కేసులో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. లెక్క తేలని మొత్తాన్ని ఆదిత్య విలాసాలకు వినియోగించాడా? లేక సొమ్మును దారి మళ్లించి ఆస్తులు కొన్నాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



**గుట్టు వీడింది**

టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారం రోజులుగా లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమవగా కొలిక్కి వచ్చింది. ఏజెంట్లు డిపాజిటర్ల నుంచి వసూలు చేసింది, తిరిగి వారికి వడ్డీ రూపంలో ఇచ్చిన వివరాలను సేకరించి క్రోడీకరించారు. రూ.382 కోట్లు వసూలు చేసినట్లుగా తేల్చారు. ఇందులో రూ.300 కోట్లు వివిధ మార్గాల్లో చెల్లించినట్లు గుర్తించారు. మిగిలిన మొత్తం సంగతి తేలలేదు. మొత్తం 1,100 మంది డిపాజిటర్లు అద్వికా ట్రేడింగ్ కంపెనీతో 1,700 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధిక వడ్డీ ఆశచూపడంతో పలువురు రెండు, మూడు విడతలుగా సొమ్ము పెట్టుబడిగా పెట్టారు.

**లాకర్ నుంచి బంగారం తరలింపు?**

: ఇప్పటికే బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన పోలీసులు లాకర్లపైనా దృష్టి సారించారు. ఏజెంట్ల లాకర్లనూ ఫ్రీజ్ చేయమని సంబంధిత బ్యాంకులకు పోలీసులు లేఖలు రాశారు. తద్వారా వీటిలో ఉన్న డబ్బు, బంగారం, ఇతర వస్తువులు తీసుకునే వీల్లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. నిందితుడు ఆదిత్యకు బెంజి సర్కిల్ సమీపంలోని ఓ బ్యాంకులో లాకర్ ఉంది. దీనిని గుర్తించిన పోలీసులు దానిని ఫ్రీజ్ చేయమని బ్యాంకుకు లేఖ ఇచ్చారు. ఉన్నతాధికారుల నుంచి ఇంకా అనుమతి రాలేదని దానిని ఫ్రీజ్ చేయలేదు. అప్పటికే ఆదిత్య భార్య సుజాత ఈ లాకర్ నుంచి రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**పక్కా ప్రణాళిక ప్రకారమే**

నా డబ్బు చల్లితే మీకొచ్చిన ఇబ్బందేంటి: కొద్ది సమయంలోనే భారీగా పెట్టుబడులు రావడంతో ఆ సొమ్మును నిందితుడు విచ్చలవిడిగా విలాసాలకు ఖర్చు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎక్కువగా పబ్బులు, దుబాయికి, కంపెనీ వార్షికోత్సవాలు, పుట్టినరోజు వేడుకలకు వెచ్చించాడని తేలింది. ఇటీవల బందరు రోడ్డులోని ఓ పబ్బుకు వెళ్లిన ఆదిత్య మద్యం మత్తులో సుమారు రూ.4 లక్షల నగదును గాలిలోకి చల్లుతుండగా పబ్బు సిబ్బంది వచ్చి అడ్డుకున్నారు. నా వద్ద డబ్బు ఉంది, చల్లుతాను, మీకేంటి ఇబ్బంది అని వారితో వాగ్వాదానికి దిగాడని వివరించారు.డైరెక్టర్లకు ఎమిరేట్స్ బిజినెస్ వీసాలు తీసుకుని తరచూ వారిని తీసుకుని అక్కడికి వెళ్లేవాడు. ఆపై ఇక్కడికి వచ్చిన తర్వాత అందరినీ పిలిచి భారీఎత్తున పార్టీలు ఏర్పాటు చేసేవాడు. కంకిపాడులోని ఓ ఫంక్షన్ హాలులో కంపెనీ వార్షికోత్సవానికి బుల్లితెర నటులను తీసుకొచ్చి హడావుడి చేశాడు. ఈ కార్యక్రమానికి రూ.4 కోట్లు పైగా ఖర్చు చేసినట్లు తెలిసింది.

# నైజీరియన్ల కల్యాణరాగం

## - 'కాంట్రాక్టు పెళ్లి పేరిట కొత్త మోసం

**టి మీడియా, జులై5,హైదరాబాద్ బ్యూరో** : పేదరికం, అధిక సంతానం, బిడ్డల పోషణ భారంగా మారడం విషయంలో కొన్ని కుటుంబాల్లో నిత్యం దంపతుల మధ్య వివాదాలు చోటుచేసుకుంటుంటాయి. వీటినే అదనుగా చేసుకుని ఓ దళారి రంగప్రవేశం చేశాడు. ఆ కుటుంబ పెద్దకు డబ్బు ఆశ చూపాడు. ఫ్యామిలీలోని ఓ యువతికి విదేశీయుడితో వివాహాన్ని జరిపించాడు. ఆరునెలలు కాగానే అతడు తన స్వంత దేశానికి వెళ్లిపోయాడు. ఇప్పుడా యువతి పరిస్థితి చాలా దయనీయంగా మారింది. ఇలాంటి దందాలు డబ్బు



కాజేందుకు చేస్తున్న మోసాలుగా పోలీసులు భావిస్తున్నారు.

**ఒకప్పుడు గల్ఫ్ షేక్‌లు**

గతంలో గల్ఫ్‌షేక్‌లు కొంతమంది పాతబస్తీ, శివారు ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన యువతులు, బాలికలను పెళ్లి చేసుకొని మోసగించిన ఘటనలు ఉన్నాయి. పోలీసులు, ఎన్?జీవో (స్వచ్ఛంద సంస్థల) చొరవతో వాటికి అడ్డుకట్ట వేయగలిగారు. తాజాగా కొంతమంది విదేశీయులు తాత్కాలికంగా నగరంలో నివాసం ఉంటూ, పేద కుటుంబాల్లోని బాలికలను పెళ్లి పేరిట మోసగిస్తున్నట్టుగా పోలీసులు గుర్తించారు. నైజీరియన్లు ఒప్పంద వివాహాలను చేసుకుంటున్నట్లుగా కొత్త కోణం వెలుగు చూసింది.

**వీసా ముగిసినా**

సైబర్ క్రైమ్?లు, మత్తు పదార్థాల స్మగ్లింగ్‌లో ఆరితేరిన నైజీరియన్లు విద్య, వ్యాపారం, పర్యాటకుల పేరిట భారత్‌లో మకాం వేస్తున్నారు. హైదరాబాద్, గోవా, బెంగళూరు, ముంబయి, పుణె తదితర ప్రధాన నగరాలను కేంద్రంగా మార్చుకొని, డ్రగ్స్ దందాను సాగిస్తున్నారు. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండేందుకు తెలివిగా వ్యవహరిస్తున్నారు. స్థానికులతో గొడవలు పడటం, మత్తు పదార్థాలను సరఫరా చేస్తూ ఉద్దేశపూర్వకంగా పట్టుబడుతున్నారు. జైలు్లు, న్యాయస్థానంలో వాయిదాలతో కాలాన్ని వెళ్లదీస్తున్నారు. ఇప్పుడు కాంట్రాక్టు పెళ్లి పేరిట యువతలను నయవంచన చేసే మార్గాన్ని ఎంచుకున్నారు. చీకటి కార్యకలాపాల ద్వారా వచ్చిన సొమ్ముతో స్థానిక యువతులను వివాహం చేసుకుంటున్నారు. వీరి మాయమాటలు నమ్మి, డబ్బుకు ఆశపడిన కొంతమంది యువతులు ఒప్పంద వివాహానికి అంగీకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిని పెళ్లి చేసుకున్న నైజీరియన్లు, రాజస్థాన్‌లో ఉంటూ ఇక్కడకు రాకపోకలు సాగిస్తున్నారు.

**కావాలనే కేసుల్లో ఇరుక్కుని**

పోలీస్? కేసు అంటే సాధారణంగా ఎవరైనా భయపడతారు. శిక్షలు, జరిమానాలకు తోడు కోర్టుల చుట్టూ తిరగాల్సి రావడం, భవిష్యత్తులో ఉద్యోగాల నియామకాల్లో ఇబ్బందులు ఎదురవడం వంటి తదితర కారణాలతో ఠాణా మెట్లు ఎక్కాలంటేనే వణికిపోతారు. కానీ నైజీరియన్లు మాత్రం కావాలనే కేసుల్లో ఇరుక్కుంటుంటారు. 'డిపోటేషన్?' (వీసా గడువు ముగిసిన వారిని రాష్ట్రం నుంచి తిరిగి వారి దేశానికి పంపించేయడం) నుంచి తప్పించుకోవడం కోసమే వీరు ఇలా తమకు తాముగా పోలీస్? కేసుల్లో చిక్కుకుంటారని పోలీస్? అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ డిపోర్టేషన్? నుంచి బయటపడేందుకు నైజీరియన్లు వేసే ఎత్తులను చూసి పోలీసులే నివ్వెరపోయారు. కేసుల్లో ఇరుక్కోవాలనే ఉద్దేశంతో స్థానిక యువతులను పెళ్లాడి మోసగించడం, గృహ హింస, ఇతరులపై దాడి చేయడం వంటి కేసుల్లో నిందితులుగా మారుతున్నారు. ఈ కేసు కోర్టుకు చేరి, విచారణ పూర్తయ్యే వరకు నైజీరియన్లు దేశం దాటి వెళ్లడానికి అవకాశం ఉండదు. వారి వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉంచాల్సిందే. ఒక్కసారి పోలీస్? కేసు నమోదైతే దర్యాప్తు, కోర్టు వాయిదాలన్నీ పూర్తవడానికి ఏళ్ల సమయం పడుతోంది. అప్పటి వరకు ఇక్కడే ఉండొచ్చన్న కారణంతో ఉద్దేశపూర్వకంగానే కేసుల్లో చిక్కుకుంటున్నారని పోలీసులు తేల్చారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఓ పద్ధతుంది'

## హైడ్రాపై మరోసారి హైకోర్టు సీరియస్

**- టి మీడియా, జులై5,హైదరాబాద్ బ్యూరో** : ఎఫ్‌టీఎల్‌లో అక్రమనిర్మాణాలనూ కూల్చివేయడానికి ఓ పద్ధతి ఉందని, చెరువుల హద్దులు, ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్‌లు నిర్ధారించకుండా హైడ్రా ఏకపక్షంగా కూల్చివేత చర్యలు చేపట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇలా నీళ్లు వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే హైదరాబాద్‌లో చాలావరకు నిర్మాణాలు మొత్తం నేలమట్టం అవుతాయని పేర్కొంది. ఎఫ్‌టీఎల్‌ను కూడా ఇష్టానుసారంగా నిర్ధారించవద్దని సూచించింది. తనకు తానుగా అక్రమ నిర్మాణమని నిర్ధారించి కూల్చివేయడం సరికాదంది. తాజాగా సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించకుండా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, సర్వే నిర్వహించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేత చర్యలు చేపట్టింది. దీనిని సవాలు చేస్తూ ఎస్ఐఈటీ మారుతి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరో ఆరుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



**నోటీసులు ఇవ్వకుండా హైడ్రా జోక్యం**

దీనిపై జస్టిస్ సి.వి భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. అలాగే పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.వి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా జోక్యం చేసుకుంటోందని తెలిపారు. హైడ్రా తరఫు న్యాయవాది కౌటూరి పవన్‌కుమార్ వాదనలు వినిపించారు. శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట సర్వే నం 12,13 అల్లాపూర్ సర్వే నం.31లో పిటిషనర్లతో పాటు దాని ప్రభావం ఉన్న అందరికీ నోటీసులు జారీ చేసి సర్వే నిర్వహించాలంటూ మార్చిలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని పిటిషనర్లు ఈ సర్వే నంబర్లలోని బోర్ల నుంచి కలుషిత నీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారన్నారు. వర్షాకాలం వస్తున్నందున చెరువులను పునరుద్ధరించాల్సి ఉందని లేదంటే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతాయన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, ఇవన్నీ అక్రమ నిర్మాణాలైనా తొలగించడానికి ఓ విధానం ఉందని వ్యాఖ్యానించారు.

**విచారణ వాయిదా**

ప్రస్తుతం యథాతథస్థితి కొనసాగించాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రాంతంలోని బోర్ల నుంచి పిటిషనర్లు నీటిని తరలిస్తుంటే ఆ వాహనాలను సీజ్? చేయాలని, వాటిని విడుదల చేయరాదని ఆదేశించారు. గుట్టలబేగంపేటలోని ఉన్న సర్వే నం.12,13, అల్లాపూర్ సర్వే నం.31కి సంబంధించి డాక్యుమెంట్లను పిటిషనర్లు సమర్పించారు. అక్కడ అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాత వివాదం లేని పక్షంలో చెరువు పునరుద్ధరణ పనులకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సర్వే నంబర్లలో యథాతథస్థితిని కొనసాగించాలంటూ విచారణను ఈనెల 17కు వాయిదా వేశారు.



## కొంపల్లి రుచులుప్రారంభం

**టీ మీడియా, జూలై 5, మేడ్చల్**:జీడిమెట్ల డివిజన్ 132 అంగడిపేట్ డీ-మార్ట్ వద్ద నిర్వాహకులు ఉదయశ్రీ, పద్మావతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "తేజాస్ గ్రాండ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ " అండ్ "కొంపల్లి రుచులు" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోజన ప్రియులకు అద్వితీయ నూతన రుచులను అందజేస్తూ వినియోగదారులను ఆకట్టుకునే విధంగా "కొంపల్లి రుచులు అండ్ తేజస్ గ్రాండ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్" పేరుగడించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కమలాకర్, వీరయ్య చౌదరి, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్, బాల మల్లేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, జునైద్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఏఐ పెంపొందించుకోవాలి

**-ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**టీ మీడియా, జూలై 5, మేడ్చల్**:జగద్గిరిగుట్ట డివిజన్ 126 పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి,కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**టీ మిడీయా, జులై 5, వనపర్తి బ్యూరో** : వనపర్తి పట్టణంలో అదివారం రజక కమిటీ హాల్ కమల్ నగర్ నందు రజక సంఘం సభ్యులు సమావేశం నిర్వహిస్తారు అందులో భాగంగా శినివారం నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా రజక సంఘం నూతన అధ్యక్షులు ఇటిక్యాల బండలయ్యని వనపర్తి పట్టణ రజక జనసేవ సంఘం నూతన అధ్యక్షులుగా కరాటే శేఖర్ ని ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, పవన్, గౌరవాధ్యక్షులు బాలస్వామి, పోలీస్ వెంకటస్వామి, సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాలకొండ సత్యనారాయణ, శ్యామ్, వెంకటయ్య, భీముడు, వజ్రాల రమేష్, శ్రీనివాసులు, రవి, సలేష్, పరశురాం, గణేష్, మహేష్, అంజి, శ్రీను,నరసింహ, రాము,అంజి, బాలస్వామి, గోవర్ధన్ చందు పాల్గొన్నారు.



## ఎస్సీలకు కొత్త కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి

**-గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య**

**టీ మీడియా, జులై 5, వనపర్తి బ్యూరో** : రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఎస్సీల్లోని 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి ఏప్రిల్ మాసంలో జీవో 33 ను జారి చేసినప్పటికీ, నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణ ప్రకారము, ఎస్సీ లోని 59 ఉప కులాలకు మూడు గ్రూపులుగా, కొత్త కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడంలో అలసత్వం ప్రదర్శించడాన్ని నిరసిస్తూ, తక్షణమే ఎస్సీల్లోని మూడు గ్రూపుల ప్రకారం ఆయా కులాలకు కొత్త కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. ఎస్సీ అభ్యర్థులకు నూతన కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయుటకు, వనపర్తి జిల్లాలోని 15 మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతూ గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. వెంకటేశ్వర్లు తో చర్చించి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొరెల్లి వెంకటయ్య,ఎం. ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు తగుల సివిల్ కుమార్, ఎం.ఈ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గంధం దాసు ఎం. ఈ. ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.



## ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు

**టీ మీడియా,జులై 5,గోదావరిఖని** :

ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీ మన వీధిలోని మహిళలు శనివారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు సాంప్రదాయాన్ని పాటిస్తూ గోరింటాకు చెట్టు నుండి స్వయంగా ఆకులు తెంపుకొని వాటిని చేతితో రుబ్బుకొని చేతులకు కాళ్లకు వేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపేతం చేసుకున్నారు. గోరింటాకు అందానికి కాకుండా ఇది చల్లదనం వేడి తగ్గించేందుకు ఔషధం లాగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మన వీధి మహిళలందరూ ఒకచోట చేరి పాటలు పాడుకుంటూ ఆనందంతో మహిళలు గోరింటాకు సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల అనురాధ,అల్లాడి కళావతి,సూరం లక్ష్మి,వాల రాజ్యం,ఉప్పు హరిత,జువ్వాడి జ్యోతి, వేముల శారద,చాటకొల్ల విజయలక్ష్మి,కంది సుజాత, రాజ్యలక్ష్మి,మౌనిక, భూలక్ష్మి,మంగ,పద్మ, నరసమ్మజ లావణ్య, తదితర మహిళలు ఉత్సవంగా పాల్గొన్నారు.




## త్యాగనిరతి అమరత్వాన్నికి ప్రతీక పీర్లపండుగ

**టీ మీడియా, జులై 5, వనపర్తి బ్యూరో** : వనపర్తి హిందూ, ముస్లిం కలసి చేసుకునే పీర్లపండుగ మత సామరస్యానికి నిదర్శనం. గట్టుమినయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.ఆర్.ఎస్ నాయకులు. మొహర్రం సందర్భంగా పీర్లగుట్ట మీద ప్రతిష్టించిన గట్టుమీనయ్య (ఇమామ్ హుస్సేన్ పీరు)ను దర్శించుకొని బి.ఆర్.ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సైతానులతో పోరాడి అమరత్వం పొందిన ఇమామ్ హుస్సేన్ సోదరులు అమరత్వం పొందిన సందర్భంగా మొహర్రం నిర్వహించబడుతుంది అని అన్నారు. పీర్లగుట్టపై వెలసిన గట్టుమీనయ్య మహిమాన్విత దైవం అని ప్రజల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఈ పీర్లను కొలుస్తారని అన్నారు. ఈ మహిమాన్విత ప్రదేశాన్ని ప్రజల నమ్మకం, విశ్వాసమును గౌరవించి పీర్లగుట్టను దైవచింతన, ప్రశాంతత పర్యాటక కేంద్రంగా రూపొందించాలని నందిమల్ల.అశోక్ కోరారు. పూజలు నిర్వహించిన వారిలో మాజీ కౌన్సిలర్ . బండారు. కృష్ణ,మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు సయ్యద్. జహంగీర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ డాక్టర్. డ్యానియల్, తోట.శ్రీను,సాయికుమారు ఉన్నారు.

## దశదినకర్మలో కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 5, మేడ్చల్**:టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి బావ అయిన కి.శే కే. హరినాథ్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ కార్డ్ ఉన్నా బియ్యం వద్దంటున్నారు

## ఉమ్మడి నిజామాబాద్ లోతీసుకోనివాళ్లు 30,116 మంది

**టి మీడియా, జులై5,-నిజామాబాద్**: తెలంగాణలో రేషన్ లబ్ధిదారులకు రాష్ట్రం ప్రభుత్వం 3 నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసిన విషయం తెలిసిందే. గత నెలలో సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల్లో అందజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మొత్తం 6,60,242 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 30,116 రేషన్ కార్డుదారులు 3 నెలల కోటా బియ్యాన్ని తీసుకోలేదు. ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం వద్దనుకుంటున్నారా? : ఏప్రిల్, మే నెలల్లో అందజేసినప్పుడు కూడా ఉభయ జిల్లాల్లో 96 % కంటే ఎక్కువగా పంపిణీ జరగలేదు. ప్రతి నెలలో కనీసం నాలుగు నుంచి ఐదు శాతం మంది రేషన్ తీసుకోవడానికి ముందుకురావడం లేదు. రేషన్ కార్డుదారులు స్థానికంగా నివాసం ఉంటున్నారా లేదా? లేక రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం వద్దనుకుంటున్నారా? అనే విషయాలు తెలియడం లేదు. అధికారులు స్థానికంగా విచారణ చేయిస్తే కారణాలు తెలుస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ పథకాల కోసమేనా రేషన్ కార్డులు ? : పది సంవత్సరాల క్రితం తెలుపు, గులాబీ రంగుల్లో రేషన్ కార్డులు ఉండేవి. దారిద్ర్యరేఖకు దిగువన ఉండే కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, సంపన్నులకు గులాబీ రంగు కార్డులు ఇచ్చేవారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. అధిక భాగం తెల్ల రేషన్ కార్డులే మంజూరవడం గమనార్హం. ప్రస్తుతం మనుగడలో ఉన్న వాటిల్లో సంపన్నులకు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబీకులకు కూడా రేషన్ కార్డులు జారీ అయ్యాయి. ఇందులో కొందరు బియ్యం తీసుకోవడానికి అనాసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వ పథకాల కోసం ఉపోయోగిస్తున్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ, విద్యార్థుల ఉపకార వేతనాలకు వినియోగించుకుంటున్నారు. గులాబీ, తెలుపు రంగు రేషన్ కార్డులు జారీపై కసరత్తు : గతంలో నిర్వహించిన పాత విధానాన్ని అవలంబిస్తే మరికొందరు పేదలకు రేషన్ పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. పేదలకు, ధనికులకు గతంలో ఇచ్చినట్లుగా తెలుపు, గులాబీ రంగు కార్డులు పంపిణీ చేస్తే ఇప్పుడు బియ్యం రావడం లేదని, తిరిగేవారందరికి బియ్యం పంపిణీ చేయచ్చు. ప్రభుత్వం కూడా గులాబీ, తెలుపు రంగు రేషన్ కార్డులు జారీ చేసే విషయంపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. వేరే జిల్లాల్లో బియ్యం తీసుకునే అవకాశం ఉంది : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 30.000 రేషన్? కార్డుదారులు బియ్యం తీసుకోవడం లేదంటే వారి స్థానంలో అర్హులైన పేదలకు బియ్యం ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది. ఈ విషయమై కామారెడ్డి డీఎస్‌వో మల్లికార్జున్ బాబు మాట్లాడుతూ స్థానికంగా బియ్యం తీసుకోనివారు ఇతర జిల్లాల్లో బియ్యం తీసుకునే అవకాశం ఉందని లేదా కొందరు బియ్యం తీసుకోకపోవచ్చుని అన్నారు.

## జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలి

**౦ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్**



**టీ మీడియా, జులై 5,వనపర్తి బ్యూరో** : ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం అనేది నాలుగో స్తంభం ఎక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లతోనే సాధ్యమవుతుంది. ఈ సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటి వరకు ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా జర్నలిస్టులు సేవ చేస్తున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఇప్పటి వరకు డిమాండ్లు న్యాయం చేయలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని , నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి మెడికల్ వైద్య సదుపాయాలు కల్పించాలని, వారి యొక్క కుటుంబ సామాజిక బాధ్యత గౌరవవేతనం ఇవ్వాలని వీరి యొక్క సమస్యల కోసం భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ తెలియజేయడం జరిగింది.

# రూ. 250 కోట్లు అక్రమాస్తులు ఎలా సంపాదించాడు...

## -హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ కేసులోకి ఈడీ ఎంట్రీ



**టి మీడియా, జులై5,హైదరాబాద్ బ్యూరో :** హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్ నివాసాల్లో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజేంద్రనగర్‌తో పాటు చైతన్యనగర్ ప్రాంతాల్లోని శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్ నివాసాల్లో దాడులు చేసిన ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. ఏసీబీ నమోదు చేసిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసు ఆధారంగా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.శివ బాలకృష్ణకు రూ.250 కోట్ల మేర ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు గతంలో ఏసీబీ దాడుల్లో గుర్తించింది. 200 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాలు, విల్లా తదితర ఆస్తులు గుర్తించిన ఏసీబీ వీటి విలువ బహిరంగ మార్కెట్ లో రూ.250 కోట్లుంటుందని అంచనా వేసింది. ఇప్పటికే శివ బాలకృష్ణ అతని సోదరుడు నవీన్‌ను ఏసీబీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. తాజాగా ఈడీ నిర్వహించిన దాడుల్లో శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్ నివాసాల్లో పలు దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు.శివబాలకృష్ణ అడ్డదారుల్లో సంపాదించిన ఆస్తులకు బినామీలుగా వ్యవహరించిన ఆయన సమీప బంధువులైన ముగ్గురిని ఏసీబీ అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా శివబాలకృష్ణ అతడి సోదరుడి నివాసాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలోనే శివబాలకృష్ణ, ఆయన సోదరుడు శివనవీన్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో భారీగా నగదు బదిలీలు జరిగినట్టు ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన ఈడీ ఏసీబీ కేసు ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. శివ బాలకృష్ణ ఇన్ని వందల కోట్లు ఎలా సంపాదించారన్న కోణంలో ఈడీ అధికారులు దృష్టి సారించారు.మరోవైపు వందల కోట్ల విలువచేసే ఈ ఆస్తులను శివబాలకృష్ణ అక్రమంగా సంపాదించినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తుంది.ఇందుకు సంబంధించిన పలు పత్రాలను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలోనే త్వరలో శివబాలకృష్ణకు సంబంధించిన అక్రమ ఆస్తులను ఈడీ జప్తు చేసే అవకాశం ఉంది.

# పూజగదిలో.. గంజాయి కట్టలు



- అవాక్కైన ఎక్సైజ్ అధికారులు
- నలుగురి అరెస్ట్

**టి మీడియా, జులై5,హైదరాబాద్ బ్యూరో :** పోలీసులు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణని తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. గంజాయిని అరికట్టేందుకు ఎన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ పోలీసుల కళ్లుగప్పి రవాణా చేస్తున్న అక్రమార్కులు కావాల్సిన వారికి దర్జాగా విక్రయిస్తున్నారు. అక్రమార్కులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. అధికారులు దాడి చేస్తే గంజాయి చిక్కకుండా అక్రమార్కులు కొత్త పంథాను ఎంచుకున్నారు. ఇళ్లపై దాడి చేసి సోదాలు చేసే సమయంలో అనుమానం రాకుండా ఏకంగా దేవుడి చిత్రపటాల వెనుక గంజాయి దాచి ఉంచడం చూసి ఎక్సైజ్ అధికారులు విస్తుపోయారు. తాజాగా ధూల్‌పేట్‌లో ఎక్సైజ్ అధికారుల దాడి సమయంలో ఈ వ్యవహారం వెలుగు చూసింది.పట్టుబడిన వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు : రాష్ట్రాన్ని గంజాయిరహితంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆ సోదాల్లో నిత్యం ఎక్కడో ఒక్కచోట గంజాయి వెలుగుచూస్తోంది. విశాఖపట్నం, ఒడిస్సా తదితర రాష్ట్రాల నుంచి గంజాయి ఎక్కువగా హైదరాబాద్ నగరంలోకి వచ్చి చేరుతోంది. రకరకాల మార్గాల ద్వారా గంజాయి అక్రమంగా రవాణా చేసి తీసుకువస్తున్నారు. అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమార్కులను పట్టుకుంటున్నప్పటికీ, ఆ మహమ్మారి రవాణాను మాత్రం పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. నగరానికి తీసుకువచ్చిన తర్వాత గంజాయిని రహస్యంగా గచ్చిబౌలి, సికింద్రాబాద్, ధూల్‌పేట్ వంటి ప్రాంతాలకు తరలిస్తూ కావాల్సిన వారికి విక్రయిస్తున్నారు. గతంలో గంజాయి సేవిస్తూ కొందరు వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా పట్టుబడ్డారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించవచ్చు.దేవుడి చిత్రపటాల వెనుక గంజాయి : ఒకసారి రవాణా చేసి పట్టుబడిన తర్వాత తిరిగి జైలుకు వెళ్లి వచ్చి, తిరిగి వచ్చిన తర్వాత అక్రమ రవాణాకు తెగబడుతున్నారు. అధికారులకు అనుమానం రాకుండా సరికొత్త పంథాలు ఎంచుకుని మరీ దందా కొనసాగిస్తున్నారు. తాజాగా రెండు కేసుల్లో ఎక్సైజ్ అధికారులు 21 కిలోల గంజాయి పట్టుకున్నారు. ధూల్‌పేట్‌కు చెందిన రోహన్ సింగ్, యశ్వంత్ సింగ్ ఒడిస్సా నుంచి గంజాయి తీసుకొచ్చి దర్జాగా ఇందిరానగర్‌లోని ఇళ్లలో ఉంచుకుని మరీ విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ధూల్‌పేట్‌లో దాడి నిర్వహించిన సమయంలో వారి నివాసాల్లో సోదాలు జరిపారు. ఇంటి లోపలు అణువణువూ గాలించినా గంజాయి మాత్రం లభించలేదు. అనుమానం వచ్చి పూజ గదిలో తనిఖీ చేయగా దేవుళ్ల చిత్రపటాల పేపర్ కట్టలున్నా కనిపించాయి. దీంతో వాటిని పరిశీలించగా గంజాయి బయటపడింది. దీంతో గంజాయి గుట్టు రట్టయింది. అధికారులు వీరిద్దరిని అరెస్టు చేశారు. నిందితుడు రోహన్‌సింగ్ దేవుడి చిత్రపటాల వెనుక గంజాయి దాచి పూజలు కూడా చేసినట్లు బయటపడింది. మరో కేసులో 2కిలోల గంజాయి ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ధూల్‌పేట్ వాసి పవన్ సింగ్, కౌశిక్ సింగ్ శ్వేతా బాయ్ ఇళ్లలో సోదాలు చేసిన అధికారులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం నలుగురిని అరెస్టు చేసిన అధికారులు పరారీలో ఉన్న ఇద్దరు కోసం గాలిస్తున్నారు.గంజాయికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలిసినా ప్రజలు వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. గంజాయి మహమ్మారిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పోలీసులు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

# కడుపు నొప్పికి ఆర్ఎంపీ ఇంజెక్షన్ నురుగలు కక్కుతూ యువకుడి మృతి

## - రెండు లక్షలకు సెటిల్మెంట్..?




**టి మీడియా, జులై5, మంచిర్యాల బ్యూరో :** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్?లో వైద్యం వికటించి యువకుడి మృతి – కడుపు నొప్పి రావడంతో మందులు, ఇంజెక్షన్ ఇచ్చిన ఆర్ఎంపీ డాక్టర్ – నోటిలో నురగలు వచ్చి మృతి చెందిన యువకుడు

: ఆర్ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం వికటించి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా రామకృష్టాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, రామకృష్ణాపూర్‌లోని కాకతీయ కాలనీకి చెందిన శ్రీనాథ్ సింగరేణి సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతడికి ఇంటి వద్ద కడుపు నొప్పి రావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం ఓ ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు వెళ్లగా యువకుడికి మందులు, ఇంజెక్షన్ ఇచ్చాడు.అనంతరం అక్కడి నుంచి ఇంటికి చేరుకోగానే శ్రీనాథ్ నోటి నుంచి నురగలు వచ్చి కింద పడిపోయాడు. దీంతో వెంటనే మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాలకు పంపించారు. యువకుడి తండ్రి శ్రీనివాస్? పోలీస్? స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ మీద పిర్యాదు చేసిన ఎలాంటి కేసు నమోదు కాలేదు అని తెలిసింది.పోలీసులు ఇప్పటికైన కేసు నమోదు చేసి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక పక్క బాధితుడు మరణించి కుటుంబం దుఃఖం లో ఉంటే బాధితుల పక్షాన నిలబడవలసిన కొంత మంది నాయకులు ఆర్ఎంపి పక్షాన నిలబడి అతనికి మద్దతు ఇస్తూ 2 లక్షలకు సెటిల్ మెంట్ చేసి కేసు నమోదు కాకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇది ఎంత బాధాకరం ఇప్పటికైన పోలీసులు,వైద్య అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయం చేయాలని కోరారు.ఫార్మసీ సర్టిఫికెట్ లేని వాళ్ళు కూడా మందులు అమ్ముతున్నారని తెలిసి మెడికల్ షాప్ పైన కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్,ఇప్పకాయల లింగయ్య, నక్క వెంకటస్వామి,కాదండి సాంబయ్య,మిట్టపెల్లి ఫౌల్,మామిడి గోపి,పోలవేని చందర్,ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

**శశిధర్ రెడ్డి, సీఐ మందమర్రి వివరణ**

యువకుడుముందుగా ఉదయం కడుపు రావడంతో తన తండ్రి శ్రీనివాస్?తో కలిసి లోకల్ ఆర్?ఎంపీ డాక్టర్? వద్దకు వెళ్లారు. ఆ డాక్టర్? మందులు, ఇంజక్షన్? ఇవ్వడంతో చికిత్స చేశాడు. ఆ తర్వాత నోటిలో నురుగు రావడంతో మంచిర్యాల ప్రైవేట్? ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందాడు. ఆర్?ఎంపీ ఇంజక్షన్? ఇవ్వడం వల్లే నోటిలో నురుగు వచ్చిందని మృతుని తండ్రి పోలీస్? స్టేషన్లో ఫిర్యాదు చేశారు.”

# చంద్రబాబు ఆహ్వానిస్తే మళ్లీ రాజకీయాల్లోకి

## -సినీ నటుడు సుమన్



**టి మీడియా, జులై5,అనంతపురం :** సినీ ఇండ్రస్టీలో సినీ నటుడు సుమన్ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. కర్ణాటకకు చెందిన ఆయన యాక్షన్ హీరోగా వెండి తెరకు పరిచమయ్యారు. 10 భాషల్లో వందలకు పైగా చిత్రాల్లో నటించి మెప్పించారు. తన నటనతో లక్షలాది అభిమానులు, ప్రేక్షకులను సొంతం చేసుకున్నారు. 1978లో సినీ రంగ ప్రవేశం చేసి 47 ఏళ్లుగా అభిమానులు ఆలరిస్తూనే ఉన్నారు. నీచల్ కులమ్ (తమిళ్) సినిమాతో తెరంగేట్రం చేసిన సుమన్ ఇద్దరు కిలాడీలుతో తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చారు.సితార, బావ బావమరిది,నేటి భారతం తదితర విభిన్న కథా చిత్రాలతో 1990ల్లో తిరుగులేని హీరోగా రాణించారు. కథానాయకుడిగా కొనసాగుతూనే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గాను తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా అన్నమయ్య, శ్రీ రామదాసులాంటి సినిమాల్లోని భక్తి ప్రధాన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. మరోవైపు రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చిన శివాజీ సినిమాలో ప్రతినాయకుడిగా నటించి విలన్‌గానూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన కరాటే ప్లేయర్ కావడం విశేషం. అంతేకాక సుమన్? 2021లో లెజెండ్ దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అందుకున్నారు.ఇటు సినీ పరిశ్రమలో కొనసాగుతూనే పలుమార్లు టీడీపీకి మద్దతుగా సుమన్ ప్రచారం నిర్వహించారు. ఆ తర్వాత వాటికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఆయన రాజకీయ అరంగేట్రంపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు లాంటి నాయకుడే ఆంధ్రప్రదేశ్‌కు అవసరమని సుమన్ పేర్కొన్నారు. అమరావతిని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.: అనంతపురంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో సుమన్ పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్?గౌడ్ ఇంటికి వెళ్లారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును కొనియాడారు. తన రాజకీయ గురువు చంద్రబాబు అని విజన్ ఉన్న నాయకుడని చెప్పారు. ఆయన ఆహ్వానిస్తే మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని కానీ ఇప్పుడు తన అవసరం లేదన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు లాంటి నాయకుడే ఆంధ్రప్రదేశ్‌కు అవసరం. అమరావతిని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. నా రాజకీయ గురువు చంద్రబాబు. ఆయన విజన్ ఉన్న నాయకుడు. చంద్రబాబు ఆహ్వానిస్తే మళ్లీ రాజకీయాల్లోకి వస్తాను. – సుమన్, సినీ నటుడుఅంతకుముందు అనంతపురంలో జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘ ఆధ్వర్యంలో దీనిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని కేఎస్ఆర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ కృష్ణ కళామందిర్ వరకు ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా కళాకారులు, నృత్యకారుల డప్పు వాయిద్యాలు అందరినీ ఆలరించాయి. ఇందులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూరి జగన్నాథుని ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని అన్ని ప్రాంతాల్లో ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు ఇస్కాన్ సభ్యులు తెలిపారు.

# ఠాక్రే వ్యాఖ్యలు శవం దగ్గర ఏడ్చినట్లు ఉన్నాయి

## - దేవేంద్ర ఫడణవీస్? కౌంటర్

**టి మీడియా, జులై5,-ముంబై :** ఠాక్రే సోదరులను తిరిగి కలపడంలో బీజేపీ నాయకుడు ఫడణవీస్ కీలక పాత్ర పోషించారని ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తనదైన తిప్పికొట్టారు. 'నేను ఇలా చేసినందుకు బాలా సాహెబ్ ఠాక్రే నన్ను ఆశీర్వదిస్తూ ఉంటారు' అని పేర్కొన్నారు.



**ఫడణవీస్ వల్లే కలిశాం**

ఫడణవీస్ సర్కార్ మహారాష్ట్రలో హిందీ భాషను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శివసేన యూబీటీ, మహారాష్ట్ర నవనిర్మాణ సేనలు నిరసనలు చేపట్టాయి. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేస్తూ తెచ్చిన త్రిభాషా విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా దాదాపు 20 ఏళ్ల తరువాత ఠాక్రే సోదరులు ముంబయిలో నిర్వహించిన మెగా విజయోత్సవ సభలో కలుసుకున్నారు. ఈ సభ ప్రారంభం కావడానికి ముందు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి ఉద్ధవ్, రాజ్ ఠాక్రే సోదరులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఇద్దరు సోదరులు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. మరాఠీ తమ హక్కు అని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగానే మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌పై ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే సునిశిత విమర్శలు చేశారు. 'తమను (ఉద్ధవ్, రాజ్ ఠాక్రే) కలపడం బాలాసాహెబ్ ఠాక్రే వల్ల కూడా కాలేదని, కానీ ఫడణవీస్ సర్కారు చేష్టల వల్ల ఇప్పుడు తమ మధ్య దూరం పూర్తిగా తొలగిపోయింది. కనుక ఈ ఘనత అంతా ఫడణవీస్‌కే చెందుతుందని' ఎద్దేవా చేశారు.

**రుదాలి ఏడుపులాగా ఉన్నాయ్**

దీనితో ఠాక్రే విజయోత్సవ వేడుకలను 'రుదాలి ఏడుపు'లాగా ఉన్నాయని దేవేంద్ర ఫడణవీస్ విమర్శించారు. 'రుదాలి' అనే పదం రాజస్థాన్‌లో విరివిగా ఉపయోగిస్తారు. రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో అంత్యక్రియల సమయంలో ఏడవడానికి ఒక మహిళను నియమిస్తారు. అలాంటి మహిళ ఏడ్చినట్లుగా రాజ్ ఠాక్రే మాటలు ఉన్నాయని ఫడణవీస్ తనదైన విమర్శించారు.

**అధికారం కోసం ఠాక్రేల తహతహ**

ఇక ఉద్ధవ్ ఠాక్రే ప్రసంగం పైనా దేవేంద్ర ఫడణవీస్ విమర్శలు గుప్పించారు. ఉద్ధవ్ ఠాక్రేకు మరాఠీ భాషపై మమకారం లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని కూల్చి, తిరిగి అధికారంలోకి రావడానికి ఎలా ప్లాన్ చేస్తున్నారో ఉద్ధవ్ చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగించిందని పేర్కొన్నారు.25 ఏళ్ల పాలన కాలంలో ముంబయిని అభివృద్ధి చేయడంలో శివసేన పూర్తిగా విఫలమైందని ఫడణవీస్ విమర్శలు గుప్పించారు. ఇప్పుడు తమ ప్రభుత్వం మరాఠా ప్రజలకు ఇళ్ల స్థలాలు సహా, పూర్తి హక్కులతో ఇళ్లను ఇవ్వడంతో వారు అసూయకు లోనవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**అలా విడిపోయిన ఠాక్రే బ్రదర్స్**

శివసేనలో ఒకప్పుడు బాల్ ఠాక్రేకు వారసుడిగా రాజ్ ఠాక్రే పేరొందారు. కానీ కొన్ని కారణాల వల్ల ఉద్ధవ్ ఠాక్రే తీరుతో ఆ పార్టీ నుంచి 2005లో బయటకు వచ్చేశారు. అంతేకాదు మరుసటి ఏడాదే ఎంఎన్ఎస్ పేరుతో సొంతంగా పార్టీ స్థాపించారు. కాలక్రమంలో ఆ రెండూ పార్టీలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ క్రమంలో ఇటీవల ఫడణవీస్ సర్కార్ మహారాష్ట్రలో హిందీ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర ప్రయోజనాల కోసం, మరాఠీ భాషను రక్షించుకోవడం కోసం సోదరుడు ఉద్ధవ్‌తో చిన్న చిన్న వివాదాలను పక్కన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని రాజ్ ఠాక్రే స్పష్టం చేశారు. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సిద్ధంగా ఉంటే, ఆయనతో పనిచేసేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆయన చెప్పారు. తాజాగా సోదరులు ఇద్దరూ కలిసిపోయారు.

# కూతురితో కలిసి భార్య..

## -ఉద్యోగానికెళ్లి భర్త మిస్సింగ్

**టి మీడియా, జులై5,రామాయంపేట, :** దంపతులు, ఓ చిన్నారి అదృశ్యమైన సంఘటన రామాయంపేట మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. రాయిలాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్ అతని భార్య ప్రియ గత కొన్ని రోజులుగా కుటుంబ విషయంలో గొడవలు జరుతున్నట్లు రామాయంపేట ఎ ౯ౕ ౦ౕ స౨ ౧ ౮ ౧ తెలిపారు.ప్రేమ్‌కుమార్ ఉద్యోగ రీత్యా ప్రతిరోజు చేగుంటకు వెళ్తాడు. భర్త వెళ్లడం చూసిన అతడి భార్య ప్రియ తన మూడు సంవత్సరాల కూతురిని వెంట తీసుకుని శుక్రవారం ఇంట్లో నుండి వెళ్లినట్లు తెలిపారు. వారితోపాటు ప్రేమ్‌కుమార్ కూడా ఉద్యోగం చేసి ఇంటికి రాకుండా అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు.ముగ్గురి ఆచూకీ కోసం ప్రేమ్‌కుమార్ తండ్రి తిరుమలయ్య వారి కుటుంబీకుల వద్ద.. కోడలు తల్లి ఇంటికి కూడా వాకబు చేయడంతో ఎక్కడ కూడా ఆచూకి లభించనట్లు తెలిపారు. ఈ విషయమై అదృశ్యమైన ప్రేమ్‌కుమార్ తండ్రి రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






# కేయూ స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

## -హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



**టి మీడియా, జులై5, హనుమకొండ :** ఈనెల 7న కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం కేయూ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ సమక్షంలో ఆయన విలేకరులతో వివరాలు వెల్లడించారు.స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యఅతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని వీసీ వివరించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే స్నాతకోత్సవంలో ఆర్ట్స్ ఫాకల్టీలో 60 గోల్డ్ మెడల్స్, 56 పీహెచ్‌డీలు, సైన్స్ ఫాకల్టీలో 161 గోల్డ్ మెడల్స్, 96 పీహెచ్‌డీలు, ఫార్మసీ ఫాకల్టీలో 48 గోల్డ్ మెడల్స్, 21 పీహెచ్‌డీలు, కామర్స్? అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫాకల్టీలో 66 గోల్డ్ మెడల్ లు, 49 పీహెచ్‌డీలు, సోషల్ సైన్సెస్ ఫాకల్టీలో 88 గోల్డ్ మెడల్స్, 133 పీహెచ్‌డీలు, ఎడ్యుకేషన్ ఫాకల్టీలో 25 గోల్డ్ మెడల్స్, 18 పీహెచ్‌డీలు, లా ఫాకల్టీలో 72 గోల్డ్ మెడల్స్, 4 పీహెచ్‌డీలు, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫాకల్టీలో 44 గోల్డ్ మెడల్స్, 10 పీహెచ్‌డీలు, ఇలా మొత్తం 564 గోల్డ్ మెడల్స్ , 387 పీహెచ్‌డీలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.అకాడమిక్ సెనేట్ సమావేశంతో స్నాతకోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం గవర్నర్, ముఖ్యఅతిథి, వీసీ, రిజిస్ట్రార్, పూర్వపు ఉపకులపతులు, కంట్రోలర్, డీన్స్, పాలకమండలి సభ్యులు, సెనెట్ సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో తీసుకుంటారని వీసీ చెప్పారు. ఆ తర్వాత సెనేట్ సభ్యుల పొసేషన్ నిర్వహించబడుతుందని, వెంటనే బంగారు పతకాలు, పట్టాల పంపిణీ కార్యక్రమం ఆడిటోరియంలో జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1:15 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమం ముగుస్తుందని, ఈ వేడుకను అన్ని విభాగాల సహకారంతో విజయవంతంగా నిర్వహించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, కార్యక్రమ నిర్వహణ కోసం ఒక స్టీరింగ్ కమిటీతో పాటు మొత్తం 10 సబ్ కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీలో కన్వీనర్, కో కన్వీనర్‌లతో బాటు 10 మంది సభ్యులు ఉన్నారని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిపి వేసిన ఈ కమిటీలు కష్టపడి స్నాతకోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని వీసీ తెలిపారు. వివిధ కమిటీలు వారంరోజులుగా పనిచేస్తున్నట్లు వీసీ తెలిపారు.

**విద్యార్థిసంఘాలతో వీసీ సమావేశం..**

కేయూ స్నాతకోత్సవాన్ని అడ్డుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించడంతో శనివారం వారితో వీసీ ప్రతాప్‌రెడ్డి సమావేశమయ్యారు. కేయూ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కేయూ భూములు కేటాయించవద్దని ఇప్పటికే విద్యార్థిసంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తుండటం, ఈసీ సభ్యుల దిష్టిబొమ్మ దహనం, రోజూ నిరసన కార్యక్రమాలు చేపడుతుండటంతో కేయూ 23వ స్నాతకోత్సవాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని, ఎలాంటి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టవద్దని వీసీ విద్యార్థులకు సూచించారు.




# పోడు రైతుల జోలికి వస్తే ఎంతకైనా తెగిస్తాం

## -ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హెచ్చరిక

**టి మీడియా, జులై5,ఇచ్చోడ :** అటవీ అధికారులు పోడు రైతుల జోలికి వస్తే ఎంతకైనా తెగిస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కేశవ్ పట్నం, బాబ్జీపేట్ పోడు రైతులను అటవీ అధికారులు కొన్ని రోజులుగా ఇబ్బందులు పెడుతున్నారంటూ శనివారం బాబ్జీపేట్ వద్ద రైతులతో కలిసి ఎమ్మెల్యే రోడ్డుపై బైఠాయించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని , అందరికి పోడు పట్టాలు అందిస్తామన్నారు.పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించబోమని, అవసరం అయితే రైతుల కోసం ఎంతకైనా తెగిస్తామని అన్నారు. వెంటనే రైతులను ఇబ్బందులు పెట్టడం మానేసి వెనక్కి వెళ్లిపోవాలని అటవీ అధికారులకు సూచించారు. తమ కోసం రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యేపై పోడు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి గుంటలో పడి అక్కా తమ్ముడు మృతి



**టి మీడియా, జులై5,%-%ఆదిలాబాద్ :** ఆదిలాబాద్‌జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి అక్క, తమ్ముడు మృతి చెందిన ఘటన శనివారం మావలలో జరిగింది . మావలకు చెందిన స్వామి కొడుకు విధాత ( 9), కూతురు వినూత్న (11) గ్రీన్ సిటీ సమీపంలోని సైకిల్ మీద వెళుతుండగా ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. వారి మృతదేహాలను నీటి కుంటలో నుంచి బయటకు తీసి రిమ్స్ మార్చురీకి తరలించారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.